*1*

ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 12 ]

Total No. of Printed Pages : 12 ]

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 45 ]

Total No. of Questions : 45 ]

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L**

**Code No. : 04-L**

# A

**CCE RR**

**UNREVISED**

**FULL SYLLABUS**

**Question Paper Serial No. 210**

## ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

## Subject : First Language — TELUGU

**(ಪುನರಾವರ್ತಿತ ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ / Regular Repeater)**

ದಿನಾಂಕ : 12. 06. 2023 ] [ Date : 12. 06. 2023

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1-45 ರವರೆಗೆ ] [ Time : 10-30 A.M. to 1-45 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

### *విద్యార్థులకు సాధారణ సూచనలు :*

1. ఈ ప్రశ్నపత్రిక లక్ష్యాత్మక మరియు విషయాత్మక 45 ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు/మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

**TEAR HERE TO OPEN THE QUESTION PAPER**
**ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ**

**Tear here**

**I.** **కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి :** **6 × 1 = 6**

1. అత్యవసరము — ఇది ఈ సంధియగును

(ఎ) వృద్ధి సంధి

(బి) గుణ సంధి

(సి) యణాదేశ సంధి

(డి) త్రిక సంధి

2. మధురక్షణము — ఇది ఈ సమాసమగును

(ఎ) తత్పురుష సమాసం

(బి) కర్మధారయ సమాసం

(సి) ద్విగు సమాసం

(డి) ద్వంద్వ సమాసం

3. కొ౹ఱకున్, కై — ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు

(ఎ) ప్రథమా విభక్తి

(బి) ద్వితీయా విభక్తి

(సి) తృతీయా విభక్తి

(డి) చతుర్థీ విభక్తి

4. 'శార్ధూలం' — ఈ పద్యపాదానికి చెందిన గణములు

(ఎ) భ, ర, న, భ, భ, ర, వ

(బి) న, జ, భ, జ, జ, జ, ర

(సి) మ, స, జ, స, త, త, గ

(డి) స, భ, ర, న, మ, య, వ

5. జాతి, గుణ క్రియాదులను ఉన్నది ఉన్నట్లుగా చెబితే అది ఈ అలంకారమగును

(ఎ) స్వభావోక్తి అలంకారము

(బి) అతిశయోక్తి అలంకారము

(సి) ఉపమాలంకారము

(డి) ఉత్ప్రేక్షాలంకారము

6. ఋషి, ముని, తపస్వి, చిలుక — ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి

(ఎ) ఋషి

(బి) ముని

(సి) తపస్వి

(డి) చిలుక

**II. కింది వాటికి పద సంబంధాలను రాయండి :** **4 × 1 = 4**

7. ఆటంకం × నిరాటంకం :: ఆకారం × : ......................... .

8. సంతోషం : సంతసం :: ఆకాశం : ......................... .

9. పదడు = మన్ను :: పసిడి = : ......................... .

10. య, వ, ర లు : యణ్ణులు :: ఐ, ఔ లు : ......................... .

**III. కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి :** **7 × 1 = 7**

11. రామాయణంలో ‘అనెగొందిని’ ఏమని పిల్చేవారు ?

12. మృగనేత్ర బంగారు చెక్కిలిపై చీకటి ఏమి చేసింది ?

13. వాణిజ్యవేత్త ఎలాంటివాడు ?

14. తెలుగు సీమలోని రైతు జీవితం ఎలాంటిది ?

15. రేపు మీద చూపున్నది ఎవరికి ?

16. సామెత ఎలా ఏర్పడుతుంది ?

17. వికటించిన మానవనాగరికతకు నిలువెత్తు సాక్ష్యాలు ఎవరు ?

**IV. కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : 10 × 2 = 20**

18. 'గంగా తుంగలు' ఏ విధంగా సమాన గౌరవాన్ని పొందాయి ?

19. ఎలాంటి ప్రాంతాల్లో మేయకూడదని ఆవు దూడకు చెప్పింది ?

20. ఇరులు ధరపై ఎలా కాలు మోపాయి ?

21. ఫల్గునుడు ఎలాంటి బాధలు పడుతున్నాడని కర్ణుడు దుర్యోధనునితో అంటాడు?

22. ఉద్యోగి జీవితం ఎలా సాగిపోతుంది ?

23. రైతు పాటించు సంప్రదాయాలేమిటి ?

24. సాహిత్య కళాభిజ్ఞతను ఎలా పొందవచ్చు ?

25. సామెత అనే మాట ఇతర భాషల్లో ఏయే పేర్లతో పిలువబడుతున్నది ?

26. 'అక్కడి నిర్వాహకులే కంట తడిపెట్టారట' ఎందుకు ?

27. పెదతండ్రి ఇంటిలో పాండవులు ఎలా మెలిగారు ?

**V. కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి : 2 × 3 = 6**

28. పింగళి సూరన

29. పి.పి. చలపతి రావు

**VI. కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము : 1 × 3 = 3**

30. కారత నీకు దోచెదనొ కాని తనుద్యుతి బాసితిన్ జుమీ.

**VII. కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి :** **1 × 3 = 3**

31. నల్లకలువలు లాగా ప్రకాశించే చీకట్లు సరస్సులలో వ్యాపించాలి.

**VIII. కింది సామెతలలో *ఒకదానిని* వివరించండి :** **1 × 3 = 3**

32. సాధనమున పనులు సమకూరు ధరలోన.

*లేదా*

దాసుని తప్పు దండముతో సరి.

**IX. కింది వానికి సందర్భములను వివరించండి :** **6 × 3 = 18**

33. గట్టిగా గొల్వ రాఘవుడుండ గంటి.

34. ఇంద్ర జాలమనిపించెడి, అర్జును కన్న తల్లివే!

35. హృదయమున పాండవాంగన మెరియ వలదె ?

36. అప్పటినుండి తిరోగమనం అన్న మాటకు చోటెలేదు.

37. కాయలతో పాటు కౌరవులును జలజల రాలి పడినారు.

38. ఏ పుట్టలో ఏ పామున్నదో ఎరుగుట దుర్లభం కదా!

**X. కింది పద్యానికి సారాంశాన్ని రాయండి :** **1 × 4 = 4**

39. ప్రొద్దుకంటెను ముందె నిద్దురలేచి

క్షేత్రలక్ష్మిని భక్తి సేవించువేళ

పొంగారు నీ రక్తి పువ్వు పువ్వునను

నిండారు నీ శక్తి పండు పండునను!

**XI. కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి :** **1 × 4 = 4**

40. ఆపదలందు ధైర్యగుణ ........................................

...................................................................

...................................................................

........................ ప్రకృతి సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.

***లేదా***

ఆకాశంబును భూమియున్ ....................................

...................................................................

...................................................................

.................................... యనంతా భక్తచింతామణీ!

**XII.** కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి : **2 × 4 = 8**

41. శకుంతలను అత్తవారింటికి పంపునపుడు కణ్వుడు ఎలా బాధ పడ్డాడు ?

**లేదా**

ఆశ్రమాన్ని వదలి వెళ్ళేటప్పుడు శకుంతల ఎలా బాధ పడ్డది ?

42. కల్పన మొదటి రోదసీ యాత్రను వివరించండి.

**లేదా**

కల్పనా చావ్లా బాల్యం మరియు ప్రాథమిక విద్యాభ్యాసాన్ని వివరించండి.

**XIII.** కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి :

**1 × 4 = 4 ( 2 × 2 = 4 )**

43. భారతదేశం కథాసాహిత్యానికి ప్రసిద్ధి పొందింది. ప్రాచీన కాలం నుండే భారతీయ సాహిత్యంతో ప్రాచుర్యం పొందిన కథలు ఎన్నో ఉన్నాయి. విష్ణుశర్మ అనే పండితుడు అమరశక్తి అనే రాజు కొడుకులను వివేకవంతులను చేయడానికి పంచతంత్ర కథలను బోధిస్తాడు. వీటిని దాదాపు 200 భాషల్లోకి అనువదించారు. ఈ పంచతంత్ర కథలు

మిత్రలాభం మిత్రబేధం, లబ్ధప్రణాశం, అపరీక్షిత కారకం అనే భాగాలుగా ఉన్నాయి. వీటిని తెలుగు లోకి అనువదించిన వారిలో ముఖ్యులు కందుకూరి వీరేశలింగం. వీరేశలింగం పంతులు వీటితో పాటు రాజశేఖర చరిత్ర, ఆంధ్రకవుల చరిత్ర అభాగ్యోపాఖ్యానం అనే రచనలు చేసి శతకాలను నాటకాలను కూడా రాసి గద్యతిక్కనగా ప్రసిద్ధి కెక్కాడు.

*ప్రశ్నలు :*

అ) పంచతంత్ర కథలు ఏయే భాగాలుగా వున్నాయి ?

ఆ) వీరేశలింగం పంతులుగారి రచనలను తెలుపుము.

**XIV. కింది వానిలో ఒకదానికి లేఖ రాయండి :** **1 × 5 = 5**

44. మీ పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవము గురించి వివరిస్తూ మిత్రునికి లేఖ వ్రాయుము.

***లేదా***

మీ వీధిలో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించమనికోరుతూ మున్సిపల్‌శాఖాధికారికి లేఖ వ్రాయుము.

**XV. కింది వానిలో *ఒకదానికి* 15 వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి : 1 × 5 = 5**

45. విద్యార్థులు – క్రమశిక్షణ

***లేదా***

కంప్యూటర్